విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 05, నవంబర్ 2022

పారిశుద్ధ సిబ్బందికి 400హైజిన్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - నంద్యాల : మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల ఆధ్వర్యంలో 400 మంది మున్సిపల్ కాంట్రాక్టు పారిశుధ్య సిబ్బందికి నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి చేతుల మీదుగా హైజిన్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. నంద్యాల మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి సభాధ్యక్షత వహించగా కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్మన్ షేక్ మాబున్నిసా, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల మునిసిపల్ కాంట్రాక్ట్ పారిశుద్ధ సిబ్బందికి చాలా విలువైన హైజిన్ కిట్లు అందజేసిన రెడ్ క్రాస్ సంస్థను అభినందించారు. అలాగే రాష్ట్రంలోనే మన నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ కు మంచి పేరు వచ్చేలా నా వంతుగా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని, రెడ్ క్రాస్ కు ఎల్లవేళలా అండగా ఉంటానని రెడ్ క్రాస్ సంస్థకు అన్నిరకాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ ఇసాక్ భాష, మున్సిపల్ చైర్మన్ మబున్నిసాలు మాట్లాడుతూ కరోనా సమయంలో కూడా క్వారంటైన్ సెంటర్లలో పలుచోట్ల రెడ్ క్రాస్ వాళ్ళు అత్యుత్తమ సేవలు అందించారని, జిల్లాకు ఒక నూతన కమిటీ కలెక్టర్ ఏర్పాటు చేయడం శుభ పరిణామమని ఈ కమిటీకి అన్ని రకాలుగా తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ఆహ్వానం మేరకు హైజిన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పా, ఎమ్మెల్సీ ఇసాక్ భాషా, చైర్ పర్సన్ మాబునిసాలను రెడ్ క్రాస్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కోశాధికారి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు నాగేశ్వరెడ్డి, కమిటీ సభ్యులు ఉస్మాన్ భాష, యాకూబు, మద్దిలేటి, సురేంద్ర, నాగరాజు, పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, రెడ్ క్రాస్ సభ్యులు నాగరాజు, శ్రీనివాసులు, నయీం, డిపిఓ రాజు నాయక్ పాల్గొన్నారు.

పిహెచ్‌సిల ద్వారా మెరుగైన సేవలు

విశాలాంధ్ర - చాగలమర్రి : రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రతి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో 14 మంది సిబ్బందితో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర కుటుంబ సంక్షేమ ప్రిన్స్‌పల్ సెక్రటరీ కృష్ణబాబు తెలియజేసారు. చాగలమర్రి పట్టణం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. నాడు - నేడు క్రింద జరిగిన అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పిహెచ్‌సిలో 14 మంది సిబ్బందిచే అన్నిరకాల వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.అలాగే 67రకాల మందులతో పాటు 14 రకాల వివిధ రకాల పరీక్షల కిట్లు అందుబాటులో ఉంచి సేవలు అందేలా చర్యలు తీసుకుంటునట్లు వివరించారు.వైఎస్‌ఆర్ హెల్త్ క్లినిక్‌లలో 67 రకాల మందులను అందుబాటులో ఉంచి 14 రకాల పరీక్షల కిట్లు ఏర్పాటు చేయడంతో పాటు టెలి మెడిసన్ ద్వారా వైద్య సేవలు అందజేసా_రన్నారు. 104 వాహనాల ద్వారా మొబైల్ క్లినిక్ గ్రామాలలో నడిపిస్తున్నామన్నారు.డిసెంబరు చివరి నాటికి అదనంగా 260 వాహనాల తెచ్చి ప్రతి సచివాలయంలో రెండు రోజులు వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.పిఎచ్‌సిలలో కాన్పులయ్యే వారికి వైఎస్సార్ బేబి కిట్లు అందడం లేదని విషయం ఆయన దృష్టికి తేవడంతో రాష్ట్రంలోని అన్ని పిఎచ్‌సిలలో బేబి కిట్లు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ నివాస్‌ను ఆదేశించారు.ఆయన వెంటకార్యక్రమం లో కుటుంబ సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రమేష్, డిప్యూటీ డైరెక్టర్ రాఘవేంద్ర, డైరెక్టర్ రామిరెడ్డి,డిఎంహెచ్‌ఓ వెంకటరమణ,జిల్లా నోడల్ అధికారి జగదీష్ చంద్రారెడ్డి, మండల వైద్యాధికారి నారాయణరెడ్డి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తప్పులు ఉంటే సరి చేసుకోవాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పంటలు సాగు చేసుకున్న రైతులు తమ వివరాలను చూసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఆంజనేయ, మండల వ్యవసాయ అధికారి డి.విష్ణు వర్ధన్ రెడ్డిలు తెలిపారు. శుక్రవారం నల్ల కాల్వ గ్రామం లోని గ్రామ సభలో వారు మాట్లాడుతూ ఈ పంట నమోదులో ఏవైనా అభ్యంతరాలు, తప్పులు ఉంటే సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో సంప్రదించి సరి చేసుకోవాలన్నారు.గ్రామాలల్లోరైతుభరోసా కేంద్రాలలో గ్రామ సభలు నిర్వహించి ఈ పంట నమోదు చేసుకున్న రైతుల జాబితాను చదివి వినిపించారని, రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శించారన్నారు.

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర - నంద్యాల : ప్రభుత్వాసుపత్రులలో పని చేస్తున్న శానిటేషన్, సెక్యూ రిటీ సిబ్బందికి ప్రభుత్వ ఉత్త ర్వుల మేరకు ఆయా కాంట్రా క్ట్ ఏజన్సీలు చేసుకున్న ఒప్పంద నియమ నిబంధనల ప్రకారం ప్రతినెలా వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ జమలు సక్రమంగా చెల్లించాలని ఎఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం నిర్వహించిన ధర్నా కార్య క్రమంలో శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్త ఆందోళనా కార్యక్రమాల్లో భాగంగా నేడు ధర్నా నిర్వహించామని, ఆయా కాంట్రాక్ట్ ఏజన్సీలు చేసుకున్న నిబంధ నల మేరకు మునిసిపల్ శాఖలోని కార్మికులకు, ఆరోగ్యశాఖ కార్మికులను కూడా ఏపి ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ లో చేర్చి దళారీ వ్యవస్థను నిర్మూలిం చాలని కోరారు.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వైద్యాధికారులతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు కాంట్రాక్ట్ ఏజన్సీలు జూన్ 2021 నుండి ప్రభుత్వాసు పత్రులలో పని చేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ సిబ్బందికి ప్రతి నెలా 16000/- వేతనం చెల్లించాల్సి ఉండగా కేవలం9వేలనుండి 12వేల వరకు మాత్రమే చెల్లిస్తున్నారని ఆరోపించారు. వారికీ చెల్లించాల్సిన బకాయిలు, జీతాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.నెలల తరబడి వేతనాల ను ఇవ్వకుండా ఇబ్బంది పెట్టటం వలన పేద కార్మికులు కుటుంబ పోషణ, ఇంటి బాడుగులు, ప్రయాణఖర్చులు, అప్పులకు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సచివాలయ సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : గ్రామ సచివాలయ ఉద్యోగస్తులు బాధ్యతగా విధులు నిర్వహించాలని తాసిల్దార్ పుల్లయ్యయాదవ్ సచివాలయ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని తూడిచెర్ల గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పలు రికార్డులను, సిబ్బంది హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయం కొచ్చే ప్రజలకు స్నేహభావంతో మెలిగి వారికి అందుబాటులో ఉండి వారికి కావాల్సిన సర్వీసులను అందించాలని సచివాల సిబ్బందికి ఆదేశించడ మైనది. సచివాల సిబ్బంది సమయపాలన పాటించాలని సిబ్బందికి వారు సూచించారు. సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

మినుము పంటను దున్నేసిన రైతు

విశాలాంధ్ర -చాగలమర్రి : మండలంలోని గొట్లూరు గ్రామంలో అధిక వర్షాలు, తెగుళ్ల వల్ల మినుము పంట దెబ్బ తింది. పంట దిగుబడి వచ్చే పరిస్థితి లేక పోవడంతో గ్రామా నికి చెందిన రైతు నారాయణరెడ్డి సాగు చేసిన 8ఎకరాల మినుము పంటను శుకవారం దున్నేశారు. పెట్టిన పెట్టు బడి వచ్చే పరిస్థితి లేక పోవదంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రూ .2.50లక్షలవరకుపెట్టుబడి పెట్టి నష్టపోయామని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.నష్టపోయినపంటకు పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో సాయి బాబా ఆలయందగ్గర ప్రధాన రహదారిపై గురువారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల మేరకు మండలంలోని పేట్నీ కోట గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కంబయ్య (35) ప్రమాద ఘటనలో మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన ఓ ట్రాక్టర్ యజమాని దగ్గర కంబయ్య ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. నాపరతి గనులలో ట్రాక్టర్‌లోరాళ్ళను నింపు కొని కంబయ్య అనంతపురం జిల్లా తాడపత్రి అన్లోడ్ చేసి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యలో ప్రమాదం చోటు చేసుకుంది. అంకిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పి సాయి బాబా ఆలయం ప్రహరీ గోడను బలంగా ఢీకొనడంతో కంబయ్య డైవర్ సిటు నుండి ఎగిరి ట్రాక్టర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఈటీవీ క్యాష్ షోలో ఆళ్లగడ్డ అనంత విద్యార్థులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన అనంత జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు శుక్రవారం_హైదరాబాద్ రామోజీ ఫిలిం సిటీలో జరిగిన క్యాష్ షోలో పాల్గొన్నారు. మల్లెమాల ఎంటర్టైన్మెంట్ వారి ఆధ్వర్యంలో సుమ కనకాల యాంకరింగ్ లో నిర్వహిస్తున్న క్యాష్ షో ప్రోగ్రామ్‌కు ఆళ్లగడ్డ అనంత జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులు కళాశాల కరస్పాండెంట్ అనంత రామ సుబ్బారెడ్డి, ప్రెసిడెంట్ అనంత విజయలక్ష్మిలతో కలిసి షోలో పాల్గొన్నారు. ఈ క్యాష్ షో ప్రోగ్రాంలో హీరోయిన్ శ్రీలీల, మ్యూజిక్ డైరెక్టర్ సమీర్, సినీ నటుడు సమీర్, డైరెక్టర్ త్రినాధరావు నక్కిన, అనంత కళాశాల కామర్స్ అధ్యాపకులు వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యా సంస్థల అధినేత అనంత రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ మల్లెమాల ఎంటర్టైన్మెంట్ వారు నిర్వహిస్తున్న క్యాష్‌షోప్రోగ్రాంలోతమకళాశాలవిద్యార్థులుపాల్గొనడంసంతోషంగా ఉందన్నారు.

గృహ నిర్మాణాల్లో పురోగతి సాధించాలి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో జగనన్న కాలనీలు, సొంత స్థలాల్లో లబ్ధిదారులు చేపట్టిన గృహ నిర్మాణాల్లో పురోగతి పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు హౌసింగ్ డిఈనాగరాజు తెలిపారు. శుక్రవారం మండలంలోని గోవిందపల్లె, పుచ్చకాయలపల్లె గ్రామాలలో లబ్ధిదారులు నిర్మిస్తున్న గృహ నిర్మాణం పనులను పరిశీలించారు. అనంతరం ఉయ్యాలవాడ హౌసింగ్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి మాట్లాడారు. ఆరు మండలాల్లో కూడా కింద 9366 గృహాలు మంజూరు కాగా 3739 గృహాలు నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నారు. 1129 మంది లబ్ధిదారులు నిర్మాణాలు పూర్తి చేయడంతో ప్రభుత్వం లబ్ధిదారులకు వారి వ్యక్తిగత ఖాతాల్లో రూ.45.09 కోట్లు జమ చేసిందన్నారు. క్షేత్రస్థాయిలో గృహ నిర్మాణాలు వేగవంతం చేసేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు చొరవ తీసుకోవాలన్నారు.

జిల్లా అభివృద్ధిపై సమీక్ష సమావేశం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లా ఆర్ఎఆర్ఎస్ ఆడిటోరియంలో జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా అధికారులతో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాష, నంద్యాల ఎంపి పోచాబ్రహ్మానంద రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిచంద్ర కిశోర్ రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బిజేంద్రనాథ్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్,ఎస్పీ రఘువీర్ రెడ్డి,జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య,డి ఆర్ ఓ మల్లికార్జునుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికై అధికారులు కృషి చేయాలని,ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్ళి నవరత్నాలతో పాటు సంక్షేమ పథకాలను వివరించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సమస్యలపై పోరాడే ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : సమస్యలపై గలమెత్తి పోరాడే తత్వమున్న గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు డాక్టర్ పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలను గెలిపించాలని కోరుతూ ఆయా సంఘాల నాయకులు గురువారం మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. 2023 మార్చిలో శాసనమండలి జరిగే ఎన్నికల్లో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు,ఉపాధ్యాయ అభ్యర్థి కత్తి నర్సింహారెడ్డిలు పోటీ చేస్తున్నారని వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు శివకృష్ణ యాదవ్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శివయ్య, జిల్లాబీసీ నాయకుడు పాండురంగ యాదవ్,ఏఐఎస్ఎఫ్ బనగానపల్లె నియోజకవర్గ కార్యదర్శి పవన్ కళ్యాణ్, ఎస్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాసులు,ఎస్టియు మండల అధ్యక్షులు రమణయ్య, జిల్లా కౌన్సిలర్లు రమణ తదితరులు సంయుక్తంగా మండలంలోని అంకిరెడ్డిపల్లి, చింతలయపల్లి, అబ్దుల్లాపురం, కనకాద్రి పల్లి జడ్పీ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలు,కొలిమిగుండ్లలోని జడ్పీ హెచ్ ఎస్,కస్తూర్బా, మోడల్ స్కూల్ నందు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయులు,గ్రాడ్యుయేట్లు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని సమస్యల పై పోరాడే వీరిని గెలిపించాలని అభ్యర్థించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని గోవిందపల్లి గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ నివాస్ శుక్రవారం తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిసరాలను, వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలను, రికార్డులను, రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతిఇంటికి వైఎస్ఆర్ హెల్త్ స్కీం కార్యక్రమం ప్రజలకు వరం లాంటిదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలను ప్రతి వైద్య సిబ్బంది అమలుపరిచి ఆచరణలో పెడితే పేద మధ్యతరగతి ప్రజలందరూ సంపూర్ణంగా వైద్య సేవలను ఇంటి వద్దనే వినియోగించుకుంటారని సూచించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ పథకం విశేష ప్రజా ఆదరణ పొదుపుతున్నట్టు పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యాధికారులు, వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరై ఉచిత ప్రభుత్వ వైద్య సేవలను పల్లే పల్లెలో విస్తరిస్తే అత్యవసర ప్రాథమిక వైద్య సేవలను స్థానికంగానే అందించిన వారు అవుతారని పేర్కొన్నారు. డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ దివ్య, సూపర్వైజర్లు, సిహెచ్‌ఓ రామ్మోహన్ రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీ మనోహర్. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయ వైద్య సిబ్బంది,వార్డు వాలంటరిలు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ : ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ ఉద్యోగస్తులకు సూచించారు. శుక్రవారం మండలంలోని కొండుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను సందర్శించారు. ఉన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యా హ్న భోజనాన్ని పరిశీలించి రుచి చూసి మెనూ ప్రకారం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. సి,డి గ్రేడ్లలో ఉన్న విద్యార్థులను గుర్తించి ఏ బి గ్రేడ్‌కు వచ్చేలా విద్యను బోధించాలని ఉపాధ్యాయులను ఆదేశిం చారు. అంగన్వాడి కేంద్రంలో కేవలం ముగ్గురు పిల్లలు మాత్రమే ఉండడంతో విద్యార్థుల సంఖ్యను పెంచాలని కార్యకర్తకు సూచించారు. సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఈవోపిఆర్డీ వెంకటేశ్వరరావు, సర్పంచ్ ఇరిగెల పద్మజ, ప్రధానోపాధ్యా యుడు నరసింహుడు పాల్గొన్నారు.

చచ్చినా... చావే..!

- స్మశానానికి స్థలం కరువు
- యల్లా వత్తులలో రోడ్డు పక్కనే సమాధులు
- పొలం గట్లే సమాధులకు స్థలాలు
- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-రుద్రవరం : మనిషి బతికి ఉన్నంతకాలం ఎంతగా పేరు ప్రఖ్యాతలు, సిరిసంపదలు సంపాదించిన చనిపోయిన తర్వాత కలిసిపోయేది మట్టిలోనే చనిపోయాక కాడిని కాటికి మోసేందుకు నలుగురు వ్యక్తులు పాతి పెట్టేందుకు ఆరడుగుల స్థలం ఉండాలని పూర్వం పెద్దలు ఆలోచించి తనకు తన వారసులకు బంధువులకు స్మశాన స్థలాన్ని ముందే ఏర్పాటు చేసుకునేవారని మనకు చరిత్ర చెబుతుంది. ప్రస్తుత రోజుల్లో మనుషులకు ఈ అంశాలు కష్టంగానే మారాయి అందులో ముఖ్యంగా చనిపోయిన వారిని పూడ్చి పెట్టేందుకు స్మశాన స్థలాలు లేక అనేక అవస్థలు మనుషులు పడాల్సి వస్తోంది. తాత ముత్తాతల కాలంలో కేటాయించిన స్మశాన వాటికలో స్థలాలు సరిపోక అనేక గ్రామాలలో చనిపోయిన వారిని పూడ్చుకునేందుకు స్థలాలు లేక చచ్చిన చావే కనపడుతుంది. ఇలాంటి సంఘటనలు మండలంలోఅనేక గ్రామాలలో కనబడుతుంది . మండల పరిధిలోని పలు గ్రామాలలో స్మశాన వాటికలు లేక చనిపోయిన తర్వాత మరల చనిపోయిన వ్యక్తిని పూడ్చేందుకు స్థలం లేక ఎల్లావత్తుల గ్రామములో శవాన్ని పూడ్చిన గుంతలో మరల శవాలను పూడ్చాల్సిన దుస్థితి ఏర్పడింది. పెద్ద కమ్మలూరు లో అగ్రవర్ణులైన వారు చనిపోతే పొలం గట్ల పైనే పాతి పెట్టుకుంటున్నారు. అప్పనపల్లిలో మైనారిటీలకు గతంలో పెద్దలు స్మశాన స్థలాన్ని కేటాయించగా అదే స్థలంలో రహదారిని ఏర్పాటు చేశారు దీంతో అక్కడ ముస్లిం మైనార్టీలు చనిపోతే రోడ్డుకు ఇరువైపులా అలుముకున్న ముళ్ళ పొదల స్థలంలోనే శవాలను పూడ్చుకుంటున్నారు. చందలూరు గ్రామ నివాసులు చనిపోతే గ్రామానికి అతి సమీపంలో ఉన్న చిన్న స్థలంలో మృతదేహాలను ఖననం చేసుకుంటుండగా గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇలాగే కోటకొండ,మాచినేనిపల్లి,డి కొట్టాల,పందిర్లపల్లి గ్రామాలలో మనిషి చనిపోయిన తర్వాత శవాలను స్మశానాలలో పూడ్చుకునేందుకు,ఖననం చేసేందుకు స్థలాలు లేక చచ్చిన చావు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి స్మశాన స్థలాలు లేని గ్రామాలను గుర్తించి స్మశాన వాటిక స్థలాలను ఏర్పాటు చేయాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

పేద ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పేద ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫ్యామిలీ ఫిజీషియన్ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందనిరాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కృష్ణబాబు అన్నారు. శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల ప్రభుత్వ వైద్యశాలను శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి తో కలిసి పరిశీలించారు. ముందుగా ఆయన ప్రస్తుతం ఉన్న ఆసుపత్రి భవనాన్ని, వైద్య సౌకర్యాలను అలాగే నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో ఎంత మంది వైద్యులు ఉన్నారు, ఏ ఏ సౌకర్యాలు ఉన్నాయి తదితర వివరాలను ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డా.సుజాతను అడిగి తెలుసుకున్నారు.ఆయన పాత్రికేయు లతో మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ లు, గ్రామ సచివాలయాలలోని వైయస్సార్ హెల్త్ క్లినిక్ ల ద్వారా మొబైల్ మెడికల్ క్లినిక్ లు ఏర్పాటు చేసి వైద్యం అందించాలన్నది ప్రభుత్వ ధ్యేయమన్నారు. అందుకోసం ఆయా సెంటర్లలో సత్వర వైద్య సేవల కోసం బీఎస్సీ నర్సింగ్ చేసిన వారిని నియమించడం జరిగిందన్నారు. వీరి ద్వారా బీపీ, షుగర్, చిన్న చిన్న వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యము అందజేయడంజరుగుతుందన్నారు. అవసరమైన చోట్ల ఎక్కువ వేతనాలు ఇచ్చి అయినా వైద్యులను నియమించడం జరుగుతుందన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో ఎప్పటికప్పుడు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. 16 వేల కోట్లతో నాడు- నేడు కింద 17 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నామని అలాగే ఆసువత్రుల రూపురేఖలు మార్చి అన్ని వైద్య సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రానున్న విద్యా సంవత్సరంలోనే 17 మెడికల్ కళాశాలలు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి మూడు నెలలకు సరిపడే విధంగా 2,300 రకాల మందులను పార్సల్ చేసి సిద్ధం చేసి ఉంచడం జరుగుతుందన్నారు. ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి ఎనిమిది కోట్ల నిధులు మంజూరయ్యాయని దీంతో ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు ఉండే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు .ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. జాతీయ రహదారి సమీపంలో ఉండడం వలన ప్రమాదాలు తరచుగా జరుగుతుంటాయని బాధితులకు వెంటనే చికిత్సలు అందించే విధంగా ఆళ్లగడ్డ ఆసుపత్రిని తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ వెల్ఫేర్ కమిషనర్ నివాస్, ఏపీఎస్ఎంహెచ్ఐడిసి చైర్మన్ మురళీధర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ జఫ్రుల్లా, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రామిరెడ్డి, డిఎం హెచ్ ఓ వెంకటరమణ, డిప్యూటీ డి ఎం హెచ్ వో తిరుపాలయ్య, ప్రభుత్వ వైద్యులు రాజ్యలక్ష్మి, శివకుమార్, రెడ్డి నాయక్, కళ్యాణ్, కమిషనర్ రమేష్ బాబు,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, డి ఈ నాగేశ్వరరావు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

7వ తేదీన పుణ్య నది హారతి జ్వాలాతోరణం

విశాలాంధ్ర-శ్రీశైలం : ప్రముఖ శైవ క్షేత్రంగా విరోజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని పౌర్ణమి ఘడియలు సోమవారం ఏడవ తేదీ మధ్యాహ్నం 3:48 నిమిషాలకు రావడంతో మంగళవారం మధ్యాహ్నం వరకు పౌర్ణమి ఘడియలు ఉండటం చేత కార్తీక పౌర్ణమి కి సంబంధించిన ప్రత్యేక పూజలు అన్నీ కూడా ఏడవ తేదీ సోమవారం నాడు నిర్వహించడం జరుగుతుందని కార్య నిర్వహణ అధికారి ఎస్ లవన్న తెలిపాడు ఏడవ తేదీ సాయం కాలం ఐదు గంటలకు పాతాళ గంగ వద్ద పుణ్య నది హారతి కృష్ణవేణి నది మాత తల్లికి ప్రత్యేక పూజలు సాయంత్రం 6:30 నిమిషాలకు గంగాధర మండపం వద్ద జ్వాలాతోరణం ఏడు గంటల 30 నిమిషాల నుండి ఆలయ పుష్కరణ వద్ద లక్ష దీపోత్సవం మరియు పుష్కరిణి హారతి కార్యక్రమాలను నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు పౌర్ణమి కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఉన్నందున భక్తుల రద్దీ దృష్ట్యా స్పర్శ దర్శనాన్ని పూర్తిగా నిలుపుదల చేయటం జరిగింది ఆర్జిత సేవలో పాల్గొన్న భక్తులకు కూడా స్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతించడం జరుగుతుంది ఎనిమిదవ తేదీ మంగళ వారం ఉదయం 6:30 నుండి చంద్రగ్రహణం కారణం చేత సాయంత్రం 6:30 వరకు ఆలయ మహాద్వారాలు మూసి ఉంచబడతాయి ఆరు గంటల 30 నిమిషాల తర్వాత ఆలయ శుద్ధి అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించటం జరుగుతుంది శ్రీశైల పరివార దేవాలయాలు కూడా గ్రహణం కారణంగా మూసివేయడం జరుగుతలుందని కార్యనిర్వహణ అధికారి ఎస్ లవన్న తెలిపాడు.

ఎమ్మెల్సీ మృతి బాధాకరం

విశాలాంధ్ర -బనగానపల్లి : వైసిపి శాసనమండలి సభ్యుడు చల్లా భగీరథరెడ్డి అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని బనగానపల్లి నియోజకవర్గానికి తీరటనిలోటని ఆయన మృతి పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ బనగానపల్లె మండలం సమితి తమ సంతాపం వ్యక్తం చేశారు. ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ డి.బాలకృష్ణ మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గం లోని ప్రముఖ రాజకీయ నాయకులు శాసనమండలి సభ్యులు చల్లా రామకృష్ణారెడ్డి కుమారులైన జిల్లా భగీరథ రెడ్డి అతి చిన్న వయసులోనే రాజకీయ రంగంలో ప్రవేశించి అంచలంచలు ఎదిగితనదైన శైలిలోతన తండ్రిచల్లా రామకృష్ణారెడ్డి మరణాంతరంతనకు వచ్చిన శాసనమండలి సభ్యునిగా ప్రజలకు సేవలందిస్తూ ముందుకు పోతున్న తరుణంలో అనారోగ్య కారణంగా అకస్మాత్తుగా మరణించడం విచారకరమని ఆయన మృతి పట్ల ఏఐటియుసి బనగానపల్లి సమితి తరవున సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు,బి.శివ నాగయ్య ,లక్ష్మీ మద్దిలేటి, రైతు సంఘం నాయకుడు ఇమాములు, ఏపీ జీఎస్ జిల్లా అధ్యక్షులు కాలింగ్ రాముడు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం అన్నారు. అంగన్వాడి వ కర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టు మహాసభ శుక్రవారం పట్టణంలోని సుదర్శన వర్మ భవనంలో మంజుల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ బడ్జెట్ ను పెంచాలన్నారు. అంగన్వాడి వర్కర్స్ కు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని, పని ఒత్తిడి తగ్గించాలని తెలిపారు. అంగన్వాడీలకు శిక్షణ ఇవ్వకుండా రోజుకు ఒక యాప్ పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. అనంతరం ప్రాజెక్ట్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ప్రాజెక్ట్ అధ్యక్షులుగా మంజుల, కార్యదర్శి హరిత, ట్రెజరర్ లక్ష్మిదేవి, ఉపాధ్యక్షులు శ్రీదేవి, వెంకటలక్ష్మి, భాగ్యలక్ష్మి, సహాయ కార్యదర్శులుగా చంద్రకళ, తులసమ్మ, కుమారి, మరో 16 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రజాక్, రామ్ నాయక్, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

బిఆర్ఆర్ నగర్‌లో పర్యటించిన చైర్మన్

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఆర్ నగర్‌లో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి కమిషనర్ కిషోర్ తో కలిసి విస్తృతంగా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు వార్డులో ఉన్న సమస్యల పై కౌన్సిలర్ కృష్ణవేణి అమ్మను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో 15వ వార్డులో పర్యటించి పలు సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలను త్వరలో నిర్మాణం చేపడతామన్నారు. నందికొట్కూరు అభివృద్ధి దేయంగా సిద్ధార్థ రెడ్డి సహకారంతో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. వార్డు ఇన్చార్జిలు బ్రహ్మయ్య, జగదీశ్వరయ్య, మద్దిలేటి ఆచారి, రమేష్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

బాలికల మరుగుదొడ్ల నిర్మాణం కోసం భూమి పూజ

విశాలాంధ్ర-రుద్రవరం : మండలంలోని హరినగరం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో బాలికల కు మరుగుదొడ్ల నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమాన్ని వైసీపీ నాయకుడు నాగముని శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల రెండో విడత, నాడు నేడు పథకం కింద రూ 20 లక్షల నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఇందులో భాగంగా బాలికలకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు నిర్మించేందుకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శోభారాణి, సిఆర్పి రహింతుల్లా, ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాసులు, పాఠశాల కమిటీ చైర్మన్ అంజలి, వైస్ చైర్మన్ సత్యానందంపలువురుగ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర -జూపాడుబంగ్లా : మండలంలోని తరిగోపుల గ్రామంలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం పరిసరాల పరి శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామాలలో కొన్ని నూతన మార్పులు తీసుకొని వచ్చి ప్రజల ఆరోగ్యాలను కాపాడుకోవడానికి ఈ డ్రైడే ఫ్రైడే కార్యక్రమం తీసుకొని వచ్చి గ్రామాలలోని రూపురేఖలను మార్చి, ప్రజలు ఆరోగ్యంగా ఉండేటట్లు ప్రభుత్వం ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహిం చినది నీ ఏఎన్ఎం పుష్పవతమ్మ అన్నారు.వారు మాట్లాడు తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉండేటట్లు ఏర్పాటు చేసిందని వారు అన్నారు. డ్రై డే, ఫ్రైడే జరిపించడం వల్ల గ్రామాలలోని ప్రజలు అనారోగ్యాలకు గురి కాకుండా ఆరోగ్యంగా ఉండేటట్లు ఒక ప్రణాళికను రూపొందించి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారన్నారు. గ్రామంలో ఉండే నీటి ట్యాంకులను శుభ్రం చేయించి వాటిలో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించడం జరిగినది. గ్రామాల్లో ఉన్న ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా ఆరోగ్యాలను కాపాడుకోవాలని వారన్నారు. పంచాయతీ కార్యదర్శి సరళ దేవి ఏఎన్ఎంలు పుష్పవతమ్మ,

డయాగ్నొస్టిక్ సెంటర్‌లపై చర్యలు తీసుకోవాలి



విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్‌ల యాజమాన్యాలపై క్రిమినల్ కేసు నమోదు చేయడమే కాకుండా డయాగ్నొస్టిక్ సెంటర్లను సీజ్ చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పాలకొమ్మ రాజీవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గ మండల కేంద్రాలలో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే డయాగ్నొస్టిక్ సెంటర్లను ఏర్పాటు చేసుకొని అర్హత లేని వ్యక్తులు రక్త పరీక్షలు స్కానింగ్ చేస్తూ ఉన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వాటి గురించి పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో కొన్ని స్కానింగ్ సెంటర్లు అనుమతి పొందిన వారితో కాకుండా అర్హత లేని వ్యక్తులతో స్కానింగ్ చేస్తున్నారని ఇలాంటి వాటిపై కూడా చర్యలు తీసుకోవాలని పర్మిషన్ ఉన్న ఒక్క డయాగ్నొస్టిక్ సెంటర్ వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను బహిర్గతంగా అందరికి తెలిసే విధంగా చార్ట్ వేయాలని చార్ట్ వేయకుండా ఇష్టానుసారంగా ప్రజల నుండి వేలకు వేలు దండుకుంటున్నారని కావున జిల్లా వైద్యాధికారులు మామూళ్ల మత్తు వదిలి ఇలాంటి డయాగ్నస్టిక్ మరియు స్కానింగ్ సెంటర్‌లపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ప్రత్యక్ష ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తాలూకా ఉపాధ్యక్షుడు నరసింహులు, నాయకులు నాగరాజు, భరత్, రాజు, కృష్ణ , రమేష్, నాయుడు, భీమేష్, నందు పాల్గొన్నారు.

లింకు సూపర్‌వైజర్లను సరైన పద్ధతిలో నియమించాలి

విశాలాంధ్ర - కర్నూలు : ఐసీడీఎస్‌లో లింకు సూపర్ వైజర్లను సరైన పద్దతిలో నియమించాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్రప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప, ప్రతినిధుల బృందం శ్రీశిశు సంక్షేమశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ పద్మజను ఆఫీసులో కలసి వినతి పత్రం అందచేశారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం గవర్నమెంట్ నిబంధనల ప్రకారం తాత్కాలిక లింకు సూపర్వైజర్లను నియమించే ప్రక్రియ కొనసాగుతున్నది దినికి సంబంధించి ప్రతినిధులు తాత్కాలిక సూపర్‌వైజర్లులను టీచర్ల ద్వారా నింపాలనే నిబంధన మరియు సీనియార్టీ ప్రాతిపదికన నింపాలనే ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో రీజినల్ సంబంధించి అన్ని జిల్లాలలో ఖచ్చితమైన వర్కర్ల జాబితా సమీకరించి అర్హులైన వారికి తాత్కాలిక లింకు సూపర్వైజర్లను నియమించాలన్నారు. రీజినల్ వ్యాప్తంగా కొన్ని జిల్లాలలో కొన్ని ప్రాజెక్టుల్లో సంబంధిత అధికారులు అర్హతలకు వ్యతిరేకంగా నిబంధనలను ఉల్లంఘించి జాబితాలను ఇచ్చారని వీరికి ఆర్డర్స్ ఇచ్చిన ఎడల సమగ్ర విచారణకు సంబంధించిన అధికారులు సిద్ధంగా ఉండాలని కోరారు. నిబంధనలు పాటించని అధికారులపై అధికారులకు కంప్లైంట్ చేస్తామని, అర్హులైన వారికి మాత్రమే లింకు సూపర్‌వైజర్లుగా ఇవ్వాలని వారు ఆర్జెడిని కోరామన్నారు. ఆర్జేడీని కలిసిన వారిలో సులోచనమ్మ ,రహమద్‌బీ,చాంధిని, శరీఫా,సుగుణ, సుమలత మొదలగువారు ఉన్నారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో విద్యా వ్యవస్థ సర్వనాశనం

విశాలాంధ్ర - మంత్రాలయం : దేశంలో,రాష్ట్రంలో విద్యా రంగాన్ని అయోమయంగా తయారు చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు గౌడ్,జిల్లా సహాయ కార్యదర్శి విజయేంద్ర,థామస్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మంత్రాలయం ప్రభుత్వ పాఠశాలలో మండల సమావేశం జరిగిందిలి. వారు మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ నూతన విద్యావిధానం పేరుతో పాఠశాలల విలీనాన్ని చేయడం వలన ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసే అవసరం ఉండదని, యూజీసీ నిధులు విడుదల చేయకుండా ఉండటం, యూనివర్సిటీ విద్యావ్యవస్థను ధ్వంసం చేయడం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగనన్న వసతి దీవెన, జగనన్న విద్య దీవెన, అమ్మఒడి, నాడు-నేడు,కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజుల దోపిడీ, విద్యార్థుల నిష్పత్తికి అనుగుణంగా ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ ఇలా అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం జరిగింది.అధికారంలోకి వచ్చిన తర్వాత పేద విద్యార్థులకు చదువుకునేందుకుగాను విధ్యాదీవెన, వసతి దీవెన, అమ్మఒడి పథకాలను తీసుకువచ్చి వాటికి రకరకాల నిబంధనలు పెట్టి, విద్యార్థులకు ప్రభుత్వ పథకాలు అందకుండా వాటిలో కూడా కోత కోసి రాష్ట్రంలో చదువు కుంటున్న విద్యార్థులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని గొప్పలు చెప్పుకునే పరిస్థితి దాపురించింది.ఎక్కడా కూడా ఫీజులు తగ్గించిన పాపాన పోలేదని ఆయన వాపోయారు. ప్రతి ఏటా డిఎస్సీ అని చెప్పి వాటి ఊసే ఎత్తడం లేదని స్పష్టం చేశారు.బకాయిలు చెల్లించకపోవడం వల్ల అనేక మంది స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ రాష్ట్రం మొత్తం ఇంకా పూర్తిస్థాయిలో అందచేయలేదన్నారు. విద్యార్థులను సమీకరించి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఏఐఎస్ఎఫ్ నూతన మంత్రాలయం మండల కమిటీ ఎన్నిక : సమావేశం అనంతరం ఏఐఎస్ఎఫ్ మంత్రాలయం మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడు జాన్, కార్యదర్శిగా రాము,ఉపాధ్యక్షులుగా చక్రవర్తి,అరవింద్,జగదీష్ సహాయ కార్యదర్శిగా,నాగరాజు, వీరేంద్ర, వీరేష్ కోశాధికారిగా గోవింద్‌లతో పాటు 31 మందితో నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షుడు ఈరేష్,ఎల్లప్ప, మహేష్, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకటేష్, దేవేంద్ర గౌడ్,పాల్గొన్నారు.

పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించండి

విశాలాంధ్ర - హొళగుంద : మండల పరిధిలోని లింగదహళ్లి ప్రాథమిక పాఠశాలలో 130 మంది విద్యార్థులకు ఇద్దరు మాత్రమే ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని విద్యార్థులకు తగ్గట్టు విద్యాబోధన జరగదని అందుకోసం మరో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు శ్రీరంగ ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సతీష్ శుక్రవారం డిమాండ్ చేశారు. పాఠశాల ముందు విద్యార్థులతో ఆందోళన చేపట్టి ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు శ్రీరంగ మాట్లాడుతూ సరైన ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఉపాధ్యాయుల కొరత తీరేంతవరకు సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు వెంటనే విద్యావాలంటీర్లను నియమించాలని డిమాండ్ చేశారు. లేకపోతే సంబంధిత కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

కమిషనర్ సారూ మా వార్డు వైపు చూడండి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : పట్టణం నందు ఉన్న 10 వార్డు వైపు మున్సి పల్ కమిషనర్ పర్యటించి ఆ వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని, బిలాల్ మసీదు వెనుక ఉన్న మురుగు నీరు కాలువ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో వార్డులోని మురుగు కాలువ పై నిరసన వ్యక్తం చేయడం జరిగిందనీ భారత కమ్యూనిస్టు పార్టీ లి(సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యుడు పంపున్నగౌడ్,సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న తెలిపారు. వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరులో పట్టణంలో34వార్డులుడ్రైనేజీలు,సిసి రోడ్ల సమస్యలతో ప్రజల తీవ్రంగా ఇబ్బందులు పడుతు న్నారని ఈ సమస్యలను పరిష్కారానికి మున్సిపల్ కమిష నర్ చొరవ చూపాలని వారు తెలిపారు. సిపిఐ పట్టణ కార్యదర్శి సమీవుల్లా, బాలరాజు, పార్టీ ప్రజా సంఘాల నాయకులు సత్తన్న, జబ్బర్, వీరేష్, కాజా,రామంజి, మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

వాలంటీర్ల జోక్యాన్ని నివారించాలి

విశాలాంధ్ర - పత్తికొండ : ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు ప్రక్రియలో గ్రామ, వార్డు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల జోక్యాన్ని నివారించాలని సిపిఐ మండలకార్యదర్శి డి.రాజాసాహెబ్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీల కు అధికార పార్టీకి చెందిన అభ్యర్థులను బరిలో నిలిపారని, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ఓటరు నమోదులో, ఎన్నికల విధులలో పాల్గొనడం వల్ల ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడమేనని ఆయన పేర్కొన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఓటరు నమోదులో సచివాలయ ఉద్యోగుల ను, వాలంటీర్లను నివారించాలని డిమాండ్ చేశారు. శాసనమండలిలో ప్రజా సమస్యలపై, నిరుద్యోగులు, ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై తమ వానిని వినిపించే పిడిఎఫ్ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్.రామాంజనేయులు, పెద్దహుల్తి శాఖ కార్యదర్శి రాజప్ప, ఏఐఎస్ఎఫ్ నాయకులు మల్లికార్జున, నిరుద్యోగ సంఘం నాయకులు లక్ష్మన్న పాల్గొన్నారు.

విద్యార్థుల బస్సు బోల్తా - తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర-చిప్పగిరి : విద్యార్థి విద్యార్థినీయుల బస్సు ఒక్కసారిగా బోల్తా పడటంతో విద్యార్థులందరూ భయాందోళనకు గురైన సంఘటన చిప్పగిరి మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు అనంతపురం జిల్లా గుంతకల్లు కెసి.నారాయణ పాఠశాలలకు సంబంధించిన బస్సు ప్రతిరోజు మండల కేంద్రమైన చిప్పగిరి మీదుగా నగర డోనా, నేమకల్లు, బెల్డోన, కుందనగుర్తి,చిప్పగిరి,గ్రామాలకు చెందిన విద్యార్థి విద్యార్థినిలు గుంటకల్ పట్టణమునకు విద్యను అభ్యసించేందుకు వెళ్తూ ఉంటారని ఆ సమయంలో బస్సులో 30 మంది విద్యార్థులు విద్యార్థి నీలు ఉన్నప్పటికీ ఏ ఒక్కరికి గాయం కూడా కాకపోవడంతో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పాఠశాల యాజమాన్యం ఊపిరి పీల్చుకున్నారు.

ఓటు హక్కును నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-దేవనకొండ రూరల్ : పట్టభద్రుల ఓటు హక్కును నమోదు చేసుకోవడానికి నవంబర్ 7లోపు నమోదు చేసుకుని, శాసన మండల లో నిరుద్యోగ సమస్యల పైన గర్జించే పోతులనాగరాజును, ఉపాధ్యాయ సమస్యలపై పోరాడే కత్తిబినర్సింహారెడ్డి గారిని ఓటు నమోదు చేసుకొని గెలిపించాలని శుక్రవారం దేవనకొండలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆర్టీసి బస్టాండ్ ఏరియా, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు పరిసరాల నందు, వ్యవసాయ ఏ.ఈ కార్యాలయం ప్రభుత్వ కార్యాలయాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షు లు బి. వీరశేఖర్, ఏఐటీయుసీ జిల్లా నాయకులు ఎం. నరసరావు, ప్రజా సంఘాల నాయకులు సభ్యులు అశోక్, యూసుఫ్, పరమేశు,బజారి, కెపి. రాముడు పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్థానిక 44వ వార్డు వెంకటరమణ కాలనీలో రూ.8 కోట్ల నగర పాలక సంస్థ సాధారణ నిధులతో నూతన మున్సిపల్ మోడ్రన్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఎంపి డాక్టర్ సంజీవ్‌కుమార్, మేయర్ బీవై రామయ్య, ఎమ్మెల్యేలు హాఫీజ్ ఖాన్, కాటసాని రాంభూపాల్ రెడ్డి, జరదొడ్డి సుధాకర్, కమిషనర్ ఏ.భార్గవ్ తేజలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కొక్క బ్లాక్ రూ.2 కోట్లతో నాలుగు బ్లాక్లుగా రూ.8 కోట్లతో మొత్తం 58 షాపులు నిర్మించనున్నట్లు తెలిపారు. నిధులతో స్వతహాగా ఆదాయం సమకూర్చేనేలా మార్గాలను అన్వేషిస్తున్నామన్నారు. డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుకా, కార్పొరేటర్లు రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాసరావు, జుబేర్,విక్రమసింహా రెడ్డి, ఇంచార్జ్ ఎస్.ఈ. వి.శేషసాయి, ఇంచార్జ్ ఎం.ఈ. షాకీర్ హుస్సేన్, డి.ఈ.ఈ. రవిప్రకాష్ నాయుడు, ఏ.ఈ. జనార్ధన్, ఎం.హెచ్.ఓ. విశ్వేశ్వర రెడ్డి, నాయకులు తెర్నెకల్ సురేందర్ రెడ్డి, ఆది మోహన్ రెడ్డి, రైల్వే ప్రసాద్, కేదార్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని సచివాలయ ఉద్యోగులు

విశాలాంధ్ర - ఆస్పరి : మండలంలోని వివిధ గ్రామాల సచివాలయ కేంద్రాలలోని సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్, యువరాజులు అన్నారు. శుక్రవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు లక్ష్మన్న అధ్యక్షతన తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా సచివాలయ కేంద్రాలను ఏర్పాటు చేశారని, అయితే ప్రజలకు సేవ చేయాల్సిన సచివాలయ సిబ్బంది అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. మధ్యాహ్నం 12గంటలకు వచ్చి సాయంత్రం నాలుగు గంటలు లోపే సచివాలయ కేంద్రాలకు తాళాలు వేసి వెళ్తున్నారన్నారు. ఉద్యోగులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారని, సచివాలయ సిబ్బంది ఇష్టారాజ్యంగా విధులకు నిర్వహిస్తున్నా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం ఏంటని వారు ప్రశ్నించారు. మండల అధికారులు, జిల్లాస్థాయి అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడంలో సచివాలయం సిబ్బంది మరియు వాలంటరీలు పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. మారుమూల గ్రామాలలో సచివాలయ కేంద్రాలు ఉండడం కూడా ఇందుకు ఓ కారణమని వాపోయారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సచివాల య సిబ్బంది సమయ పాలన పాటించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.తహసిల్దార్ కుమారస్వామికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఏఐవైఎఫ్ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి రంగప్ప, మండల సహాయ కార్యదర్శి దస్తగిరి,మండలనాయకులు దస్తగిరి, రామాంజిని, ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడునాగేంద్ర, సిపిఐ సీనియర్ నాయకులు బ్రహ్మయ్య పాల్గొన్నారు.

7వ తేదీన సచివాలయాల దగ్గర ధర్నాలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7వ తేదీన సీపీఐ,ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించాలనిసీపీఐ,జిల్లాకార్యదర్శిబి.గిడ్డయ్య,ఏపీరైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం ఒక ప్రకటనలో తెలిపారు. 2022వ సంవత్సరం ఖరీఫ్‌లో జిల్లాలో అధిక వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు.పత్తి,మిరప, ఉల్లి,వేరుశనగ, టమోటా, కూర గాయల పంటలు అన్నీ పొలాలలో కుళ్ళిపోయాయి. సాధారణ వర్షం కన్నా అక్టోబర్ నెల లో అధిక వర్షాలు నమోదు అయ్యాయని తెలిపారు. ఒక ఎకరాకు 40 వేల నుండి లక్ష రూపాయల వరకు సాగు ఖర్చులు అయ్యాయి. అప్పులు తెచ్చి వ్యవసాయం చేసి రైతులు నష్టపోయారన్నారు. ఇంతవరకు వ్యవసాయ అధికారులు సర్వే చేయకపోగా, పంట పొలా లను పరిశీలించలేదన్నారు. ప్రభుత్వానికి సమగ్రమైన నివేదిక ఇవ్వలేదని తక్షణమే కేంద్ర పరిశీలన బృందాన్ని పిలిపించి పంట నష్టాన్ని అంచనా వేయాలనికోరారు. మిరప,ఉల్లికి పంటలకు ఎకరాకు 60 వేలు,పత్తి, టమోటా, వేరుశనగ,వరి తదితర పంటలకు ఎకరాకు 40 వేలు నష్టపరిహారం ఇవ్వాలి.నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన వారికి విత్తన కంపెనీల నుండి నష్టపరిహారం ఇప్పించాని కోరారు. ప్రభుత్వం రైతుల పట్లనిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందన్నారు. ఈనెల 7వ తేదీన రైతులను సమీకరించి జిల్లా వ్యాప్తంగా ధర్మాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఎకరానికి ఐదు బస్తాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - దేవనకొండ : ప్రభుత్వం ఇచ్చే సబ్సీడీ వేరు శెనగ కాయలను ఎకరానికి 5 బస్తాలు ఇవ్వాలని ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్య దర్శి ఎం.జగదీష్, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇబ్రహీం, శివశంకర్ గౌడ్‌లు ప్రభుత్వాని కోరారు. రబీ సీజన్ నందు హంద్రీనీవా కాలువ, బోరుబావుల దగ్గర వేరుశనగ సాగు విస్తారంగా ఉంటుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో అతివృష్టి, అనావృష్టి వల్ల రైతులు సాగు చేసిన పంటలు నాశనం కావడంతో నష్టపోవడం జరిగిందన్నారు.రబీ సీజన్‌లో పంటలు సాగు చేసేందుకు రైతులకు సబ్సిడీ ద్వారా వేరుశెనగ, పప్పుశనగ విత్తనాలను సరిపడినంతగా ఇవ్వాలన్నారు. ఒక పాస్ పుస్తకానికి మూడు బస్తాలు ఇవ్వడంతో సాగుకు విత్తనాలు సరిపోక రైతులు ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని, ఐదు బస్తాలు సబ్సీడిపై ఇవ్వాలన్నారు. ప్రభుత్వమే విత్తనాలను అందించి రైతులను ఆదుకోవాలన్నారు.

25న చలో ఢిల్లీని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని,జాతీయ నూతన విద్యవిధానాన్ని రద్దు చేయాలని,దేశంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నవంబర్ 25న ఢిల్లీలో జరిగే చలో పార్లమెంట్ మార్చ్‌ను జయప్రదం చేయాలని సీపీఐ ఎమ్మిగనూరు కార్యాలయంలో జరిగిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు గౌడ్,జిల్లా సహాయ కార్యదర్శి విజయేంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్ట ప్రకారం మన రాష్ట్రంలో 11 జాతీయ విద్యా సంస్థలను రాష్ట్రంలో ప్రారంభించినప్పటికి నిధులు కేటాయించకపోవడం వలన అవి మొండి గోడలకే పరిమితమయ్యాయి అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మూడు 3,4,5 తరగతులను హై స్కూల్స్ లలో విలీనం చేయడం వలన రవాణా సౌకర్యం లేక విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేక డ్రాప్ అవుట్ అవుతున్నారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న వసతి దీవెన, విద్యా దీవెన, స్కాలర్షిప్ రెయిన్బర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ను అమలు చేసి కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.కావున ఈ సమస్యల పరిష్కారానికై ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఈ నెల 25న ఢిల్లీలో జరిగే చలో పార్లమెంట్ మార్చ్‌లో విద్యార్థి, యువజన లోకం, పెద్ద ఎత్తున పాల్గొని ఈ మహా ధర్నా లో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు ఖాదర్, మల్లి ఖార్జున, పట్టణ అధ్యక్షుడు నరసింహులు,దస్తగిరి, మల్లి ఖార్జున,అశోక్, రఘు, వీరేంద్ర,ఉరుకుందు,శివ,కుమార్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ఛాత్రోపాధ్యాయులు శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి రంగారెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక డైట్ కళాశాలలో గురువారం నుండి సోమవారం వరకు చత్రోపాధ్యాయులకు ఐదు రోజులపాటు జరుగనున్న జిల్లా విద్యా శిక్షణ సంస్థను డీఈఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి మూడు రోజులు శిక్షణ తరగతులు, రెండు రోజులపాటు వారికి కేటాయించిన పాఠశాలలో శనివారం, గ్రామాల్లో ఆదివారం సర్వే చేయాల్సివుంటుందన్నారు. ఇది 3 నుండి 16 సంవత్సరాల వయో వర్గము పిల్లలను పరీక్షించి వారి యొక్క పఠణ సామర్థ్యం గణిత సామర్థ్యం అంటే అంటే చదవడం, రెండు అంకెల తీసివేతలు, బాగా హారము, ఇలాంటివి చేయగలుగుతున్నారా అనే అంశం గురించి మీరు సర్వే చేయాల్సి ఉంటుందని సూచించారు. ప్రతి సంవత్సరం జరిగే సర్వే ఇదని, 30 గ్రామాలు ఆ గ్రామంలో ఉండే పాఠశాలను సర్వేయర్స్ సర్వే చేసి వస్తారని తెలిపారు. డైట్ ప్రిన్సిపాల్ జనార్ధన్ రెడ్డి, జిల్లా మాస్టర్ ట్రైనర్స్ రవి, మద్రిపల్లి వెంకటేశులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోండి

విశాలాంధ్ర-మద్దికెర : ప్రతి ఒక్కరూ తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ప్రభుత్వ వైద్యులు నాగేష్, మనోజ్ కుమార్ అన్నారు. శుక్రవారం మద్దికెరలోని వడ్డే వీధి యందు ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,చికిత్సలు చేశారు.ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే స్థానిక వైద్యులను సంప్రదించి చికిత్సలు చేసుకోవాలని సూచించారు.అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లల సంరక్షణ ఎలా చేయాలో అవగాహన కల్పించారు. హెల్త్ ఎడ్యుకేటెడ్ అక్బర్ బాషా,పబ్లిక్ హెల్త్ నర్స్ సరస్వతి,హెల్త్ ప్రొవైడర్ కుమార్ నాయక్,హెల్త్ అసిస్టెంట్ ప్రకాష్,లక్ష్మి,ఎస్తేరు రాణి,ఆశా ,అంగన్వాడీ కార్యకర్తలు,104 సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లర్లకే పరిమితమైన స్కూల్ కాంపౌండ్ వాల్

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : కలుగొట్ల గ్రామంలో ఉన్న ఎంపీపీ స్కూల్ ముందు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పాలకొమ్మ రాజీవ్ మాట్లాడుతూ ఎంపీపీ స్కూల్ కు సంబంధించి కాంపౌండర్ వాల్ నిర్మాణము మరియు గ్రామం నుండి స్కూల్ దగ్గరికి రోడ్డు నిర్మాణాలు చేపట్టాలని 2019 ఆగస్టులో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలతో పాటు గ్రామంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. స్కూల్ కు 2020 సంవత్సరంలో కాంక్రీటు రోడ్డు మరియు కాంపౌండ్ వాల్ శాంక్షన్ అయ్యాయి. ఏఐవైఎఫ్ జిల్లా తాలూకా ఉపాధ్యక్షుడు నరసింహులు నాయకులు పౌలు హుసేని రామంజి చిన్న పాల్గొన్నారు.

భ్రూణ హత్యలను సంపూర్ణంగా నివారిద్దాం

విశాలాంధ్ర-ఆదోని : సమాజంలో లింగ అసమానతలకు కారణమవుతున్న భ్రూణ హత్యలను సంపూర్ణంగా నివారించేందుకు కృషిచేయాలని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పిలుపునిచ్చారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ పీసీ పీఎన్డీటీ చట్టాన్ని ఉల్లంఘిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని సబ్ కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం సబ్ కలెక్టర్ ఛాంబర్ నందు భృణ హత్యలు నివారించడం పీసీ పీఎన్డీటీ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆలోచనా విధానంలో మార్పులు తీసుకురావడం ద్వారానే భ్రూణ హత్యలను నివారించగలమన్నారు. రానున్న రోజుల్లో గర్భస్థ శిశువులపై లింగ వివక్షకు వ్యతిరేకంగా, పీసీ పీఎన్డీటీ చట్టంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలనినిర్ణయించారు. నిబంధనలు ఉల్లంగించిన వారిపై 50వేలు జరిమాన నుండి 3సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుందన్నారు.డిప్యూటీ డి. యం.హెచ్.వో డాక్టర్ సత్యవతి, ఏరియా ఆస్పత్రి సూపర్డెట్ డా" లింగన్న, గైనకాలజిస్ట్ డా" సుజాత, డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి, డిస్టిక్ మానిటరింగ్ కన్సల్టెంట్ సుమలత పాల్గొన్నారు.

నిరుద్యోగులకు వరం మెగా జాబ్‌మేళా

విశాలాంధ్ర-పత్తికొండ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు సీ డాప్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా నిరుద్యోగులకు వరం అని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. శుక్రవారం డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ, యువకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శ్రీదేవి హాజరై ప్రసంగించారు.తహసిల్దార్ విష్ణు ప్రసాద్, ఎంపీడీవో పార్థసారథి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాధురి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ నారాయణదాసు, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సోమశేఖర్, వైసీపీ జిల్లా అధికార ప్రతి నిధి శ్రీరంగడు, వైఎస్ఆర్సిపి నాయకులు, 16 కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగాన్ని పరిశ్రమ హబ్బుగా గుర్తించాలి



విశాలాంధ్ర-ఆదోని రూరల్ : వరస కరువు కాటకాలతో,నకిలీ విత్తనాలతో వ్యవసాయ రంగం కుదేలవుతున్న ప్రభుత్వ నిర్లక్ష్యం విడనాడేందుకు వ్యవసాయ రంగాన్ని పరిశ్రమ హబ్బుగా గుర్తించాలంటూ శుక్రవారం ఎన్జీవోస్ క్లబ్ సమావేశ హాల్లో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి అధ్యక్షతన అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు,ఆర్పిసి రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,టిడిపి మాజీ నియోజకవర్గ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ,మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ సూరం భాస్కర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నీలకంఠప్ప, సిపిఎం నాయకులు వెంకటేశ్వర్లు, ఆదినారాయణ రెడ్డి,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు మల్లికార్జున వివిధ రాజకీయ,ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు ఎల్లప్ప,నరసప్ప, సిపిఐ మండల,పట్టణ కార్యదర్శులు బసాపురం గోపాల్,సుదర్శన్,శివరాములు, కృష్ణమూర్తి,గంగన్న,మనెమ్మ, మల్లేష్,బసవరాజ్,వలి భాషా, అయ్యన్న,గోపాల్,శుజ్ఞానమ్మ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ బదిలీలను వ్యతిరేకిస్తున్నాం

విశాలాంధ్ర - ఆదోనిరూరల్ : డీఈఓల అక్రమ బదిలీలను ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్నామంటూ శుక్రవారంలో ఎస్టీయు మండల కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం నెల్లూరు జిల్లాలో డీఈఓ లను నకిలీ ఓట్లకు అడ్డుగోడలుగా ఉన్నారని బదిలీ చేయడం దారుణ మన్నారు. అక్రమ బదిలీ చేయడంతో నకిలీ ఓటర్లను అరికట్టలేని పరిస్థితి దాపురించిందన్నారు. చేసిన బదిలీలను తీవ్రస్థాయిలో ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వీరచంద్ర యాదవ్, సుంకన్న, బసవ రాజు, అనిల్ కుమార్,ఆంజనేయ, జయరాం పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - వెల్దుర్తి : అభివృద్ధి చెందిన దేశం కోసం అవినీతి రహిత భారతదేశం కోసం సెంట్రల్ విజిలెన్స్ కమీషనర్ సూచనల మేరకు అక్టోబర్ 31నుండి నవంబర్ 6వరకు సెంట్రల్ విజిలెన్స్ అవగాహన వారాన్ని పాటిస్తున్నామని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్లు రుషేంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రగతి, గ్రామీణ బ్యాంకు వెల్దుర్తి శాఖ ఆధ్వర్యంలో సత్య, సాయి పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా గెలుపొందిన ముగ్గురు విజేతలకు బహుమతులు పంపిణీ చేశాం. లంచం తీసుకోవడం, ఇవ్వడం శిక్షార్హమని పాఠశాల విద్యార్థులకు వివరించి సమగ్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో లింగన్న, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు మధ్య దళారులను ఆశ్రయించవద్దు

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని ప్రజలు రెవిన్యూ సమస్యలపై ఏఒక్క మద్ద దళారిని ఆశ్రయించవద్దని తహసిల్దార్ దీప విజ్ఞప్తి చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసిల్దార్ దీప మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ఆయా గ్రామాల వీఆర్వోలను ప్రజలు సంప్రదించాలని అలాగే రెవెన్యూ ఇన్స్పెక్టర్ తాసిల్దార్ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు ఎవరూ డబ్బుకు ఆశ పడవద్దు అని అవినీతికి పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలు రెవెన్యూ అధికారులను నేరుగా సంప్రదించి తమ పనులను పరిష్కరించుకుని సహకరించాలని తహసిల్దార్ దీప విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ దిన్నో కుమార్,వీఆర్వోలు నాగరాజు, ప్రహల్లాద, వీరేష్, హనుమంతు, పద్మ, విజయలక్ష్మి, రోజాగౌడ, సురాంజనీయ, దామోదర పాల్గొన్నారు.

పాదయాత్రకు లక్ష రూపాయలు విరాళం

విశాలాంధ్రబ్యూరో - కర్నూలు : శ్రీశైల జగ ద్గురు చెన్న సిద్దరామ పండితారాధ్య శివాచార్య మహా స్వాముల మహాపాద యాత్ర కు టిజివి సంస్థల ఛైర్మన్ టిజి భరత్ లక్ష రూపాయలు విరాళం శుక్రవారం చెక్కు రూపంలో అందజేశారు.24వ తేదీన కర్నూలుకు చేరు కుంటున్న సందర్భంగా మహాపాదయాత్ర కమిటీ సభ్యులు టిజి భరత్‌ను మౌర్య ఇన్‌లో కలిశారు. పాదయాత్రకు భరత్ లక్ష రూపాయలు విరాళం అందించారు. కమిటీ సభ్యులకు చెక్కును అందజేసి పాదయాత్ర విజయ వంతం కావాలని కోరుతున్నట్లు చెప్పారు. లక్ష రూపాయలు విరాళం అందజేసిన టిజి భరత్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

దేవనకొండ ఎస్సై పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పత్తికొండ : దేవనకొండ ఎస్సై భూపాలుడు పై చర్యలు తీసుకోవాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ నాగరాజు యాదవ్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం జర్నలిస్టు సంఘాల నాయకులు పత్తికొండ రూరల్ సీఐ రామకృష్ణారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ దేవనకొండ ఎస్సై భూపాలుడు నాపైనే వ్యతిరేకంగా వార్త రాస్తావా అంటూ దేవనకొండకు చెందిన ఓ పత్రిక విలేకరి ఇంటికి తన సిబ్బందితో అర్ధరాత్రి వెళ్లి అన్యాయంగా పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి రాత్రంతా భయభ్రాంతులకు గురి చేయడం సరైంది కాదన్నారు. జర్నలిస్టులు నిజాలను నిర్భయంగా రాస్తే తప్పేవిటని, దేవనకొండ ఎస్సై తన తప్పును తెలుసుకోకుండా పత్రికా విలేకరిపై దురుసుగా వ్యవహరించడా న్ని తీవ్రంగా వ్యతిరేకించారు. జిల్లా ఎస్పీ తక్షణమే దేవనకొండ ఎస్సై పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పవన్, తిరుపతయ్య, పాల్గొన్నారు.